12.3.1993 శుక్రవారం 12 పేజీలు సంపుటి : 64 సంచిక :11 విడిప్రతి : రు. 2.00 లు

Regd. No. H.N.L. 18

# జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

జెంట్స్, రెడీమేడ్ గార్మెంట్స్
లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగులకు

విమల్ జంక్షన్

కాపువీధి - నెల్లూరు

## పొణ్యంలో ఎంత వెతికినా అభ్యర్థి దొరకలేదు!

# తెలుగుదేశానికెంతటి దుర్గతి?

పొణ్యం ఉపఎన్నిక విషయంలో తెలుగుదేశం దీనస్థితి చూసిన వారెవరికైనా ఎన్టీఆర్‌పై జాలి కల్గడం సహజం. రాజాధిరాజు మయసభాభవనంలో ద్రౌపదిచే నగుబాట్లకు గురైన సన్నివేశం గుర్తుకు వస్తుంది ఆయనను చూస్తే! ఏనుగంతటి వాడు వున్నట్లుండి ఎలుకగా మారిపోతే ఎవరికైనా ఆవేదన కల్గడంలో ఆశ్చర్యమేముంది?

ఏడున్నరేళ్ళపాటు ఏడు కోట్ల ఆంధ్రులను ఏకచ్ఛత్రాధిపత్యంగా పాలించిన నాయకుడికి, పార్టీకి అప్షరాల్ ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో నిలబెట్టడానికి అభ్యర్థి దొరకలేదంటే నమ్మ సాధ్యమా? ఎవర్ని పిల్చి బ్రతిమలాడినా పరుగెత్తుకు పారిపోయే పరిస్థితి వుత్పన్న మైందంటే విశ్వసించ తరమా? కాని నిజం అదే! ఎన్టీఆర్ ఎంత ఆరాటపడినా పొణ్యంలో పసుపు జెండా పట్టుకోవడానికి ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. ముందు సత్యంరెడ్డి అనే యువకుడ్ని ఎంపిక చేశారు. అతరొచ్చి ఎన్టీఆర్‌తో మాట్లాడి కూడా వెళ్లాడు. ఏమి జరిగిందో ఏమో ఆ ప్రక్కరోజే ఆ సత్యంరెడ్డి విజయభాస్కర రెడ్డి ఇంట్లో తేలాడు; పోటీ ఆలోచన తనకు లేనే లేదన్నాడు. ఆ తర్వాత ఎన్టీఆర్ చేయని ప్రయత్నం లేదు. తమ సభ్యత్వం పట్టీలోని పేర్లన్నింటినీ క్రిందా మీదా చేసి పరిశీలించారు. ఎందరెందరినో కలిసి ప్రాధేయపడ్డారు. ఎన్ని రకాలుగానో ప్రయత్నం చేశారు. కానీ ఎవరూ పోటీకి సిద్ధపడ లేదు. అత్యంత అవమానకర పరిస్థితులలో, నగుబాటుతనమని తెలిసి ఎమ్పీ రేణుకా చౌదరిని పొణ్యం పంపవలసి వచ్చింది. ఆమె కూడా మొదట ఇష్టపడలేదు. కాని అభ్యర్థినే పెట్టలేని పరిస్థితి ఏర్పడితే పార్టీకి భవిష్యత్ ఎన్నికలలో పుట్టగతులుండవని ఎన్టీఆర్ గడ్డం పుచ్చుకు బ్రతిమలాడడంతో విధిలేక అంగీకరించింది. సారాయి ఉద్యమ కార్యకర్తగా, ఉద్యమ ప్రచారానికి ఆమెను ఎంపిక చేశామని ప్రకటించి పరువు కాపాడుకోవడానికి ఎన్టీఆర్ ప్రయత్నం

**ఉపఎన్నికల్లో గెలిస్తేనే ముఖ్యమంత్రికి ప్రతిష్ఠ**

చేస్తున్నారు. ఒకనాడు రాష్ట్రంలో చెట్టుకొమ్మను నిలబెట్టినా గెల్పించుకోగల్గిన ప్రజాదరణ పొందిన, పార్టీకి, ఇంత త్వరితంగా పోటీకి అభ్యర్థిని నిలపలేని పరిస్థితి ఏర్పడడం కంటే సిగ్గు మరేమీ వుండదు.

కాంగ్రెసుకు, తెలుగుదేశానికి మొదటి నుంచి వస్తున్న తేడా అదే. ఎన్ని వర్గాలు చీలికలు వున్నప్పటికీ కాంగ్రెస్‌లో పార్టీ జెండా భుజాన వేసుకొని తిరిగే నాయకులు గ్రామ స్థాయి నుంచి పై వరకు వున్నారు. తెలుగు దేశంలో గండిపేట దాటితే నాయకులకు కరువు. ఏడున్నరేళ్ల పరిపాలనా కాలంలో ఎక్కడికక్కడ స్థానిక నాయకులను అభివృద్ధి చేయడంలో విఫలమైంది తెలుగుదేశం. తనను తాను తప్ప మరెవ్వరినీ నమ్మలేని తత్వం, ఎప్పటికీ తన జనాకర్షణ క్షీణించదన్న అతిశయం ఎన్టీఆర్‌ను ఈ స్థితికి తెచ్చాయి.

పొణ్యంలో ఎన్నిక నామమాత్రమే. రేణుకా చౌదరి కనీసం పోలింగు ఏజెంట్లను నియమించుకోగలదన్న నమ్మకం కూడా లేదు. నిష్పోటీగా వదిలేస్తే పరువు తక్కువ కాబట్టి, పేరుకు పోటీ చేయడం తప్ప ఎన్నికంటూ ఏమీ వుండదక్కడ.

రాయచోటి పరిస్థితి అదికాదు. అక్కడి తెలుగు దేశం అభ్యర్థి పాలకొండ్రాయుడు స్థానికంగా బలం కల్గినవాడే. అందువల్లే ఎన్టీఆర్ వేసే ప్రకటన కోసం ఎదురు చూడకుండా ముందుగానే నామినేషన్ దాఖలు చేశాడు. ఆ తర్వాత ఎన్టీఆర్ దానికి ఆమోద ముద్ర వేయవలసి వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికలో ఇక్కడ చీలికలొచ్చాయి. ఆ స్థానంలో తను చెప్పిన వారే అభ్యర్థి కావాలని డాక్టర్ వై.ఎస్. పట్టు పట్టారు. హోంమంత్రి డాక్టర్ మైసూరా రెడ్డి ఎంత ప్రతిఘటించినా ప్రయోజనం లేకుండా పోయింది. ఆ కినుకతో తిరుగుబాటు అభ్యర్థిని నిలబెట్టారు. దేశం అభ్యర్థి బలంగా వుండే చోట కాంగ్రెస్ పార్టీ అంతః కలహాలకు గురైతే ప్రమాదమే కదా. అందులోనూ నామినేషన్ల సమయంలోనే

కొరవ 7 పేజీలో

తల్లి కామాక్షి
ఆశీర్వచనంతో
పన్నెండేళ్ళపాటు
నెల్లూరీయుల
సుందర భవన
నిర్మాణాలకు
అతి తక్కువ ధరకు
స్వచ్ఛమైన
స్టీలు, సిమెంట్
అందజేసి
మా వంతు
కృషి చేశాం
ఇక ముందు కూడా
మీ సేవ చేయగలమని
ఈ 13 వ
పుట్టిన రోజునాడు
సవినయంగా
మనవి చేస్తున్నాం!

సింహపురీయుల సేవలో పునీతులం!
ఆదరించిన వారందరికీ అభివందనం!!

మార్చి 12 మాకు పుట్టిన రోజు

కామాక్షి స్టీల్స్

ఫోన్స్: 25575, 27687 రెసి;
25727 (KRK) 25309 (GPR)

హోల్ సేల్ ఇనుప వ్యాపారులు: జి.సి., జి.పి., బి.పి., తార్ స్టీల్స్, ఆంగిల్ అయిరన్, ఛానల్స్, ఫ్లాట్స్, రాడ్స్, రౌండ్స్ మొదలగునవి.

భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు, సిమెంట్ అందుబాటైన ధరకు సప్లయి చేయుట మా ప్రత్యేకత

నెల్లూరు జిల్లా డంప్ స్టాకిస్టులు: కేశోరామ్ అజంతా సిమెంట్ (బిర్లా తయారీ)

71 వ జన్మదినోత్సవ కోలాహలం

# పెళ్లకూరు పై ప్రశంసల పన్నీటి జల్లు!

"ఇంతటి గొప్ప జన్మదినోత్సవ సభను నెల్లూరులో నేనింత వరకు చూడలేదు" అన్నారట మాటల సందర్భంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి గారు. గోపాల రెడ్డి గారికే - ముగ్ధులై గామెంచిన ఆ సభ ఎంత ఘనతరంగా



జరిగి వుంటుందో వూహించు కోవచ్చు.

పెట్రోలు బంకు నుండి కళాక్షేత్రం వరకు రోడ్డు పొడవునా కట్టిన స్వాగత తోరణాలు, పోలు పట్టని జనం, పడిన పూల మాలలు, ప్రశంసా ప్రసంగాల పన్నీటి జల్లులు ఇవన్నీ పుత్సవ ఆడంబర అట్టహాసాలను చాటిచెప్పాయి. పెళ్ళకూరు

పెట్రోలు బంకు వద్ద కారు దిగి దిగగానే స్వాగతం సుస్వాగతం అంటూ పోలీస్ బ్యాండు మోత ఎత్తుకుంది. మేగొరి - కొంబరి ప్రభృత ప్రమథ గణం పోర్టికంగా స్వాగతించి కళాక్షేత్రానికి గొంపోతుండగా దారి పొడవునా పూల వర్షంలో తడిసి ముద్దవుతూ, వది మంది వీడియో - ఇరవై మంది ఫోటో గ్రాఫర్లు దడికట్టినట్లు



వెనక్కు నడుస్తూ ఆ నేత్రోత్సవాన్ని తమ ఫిలింలలో బిగిస్తుండగా పెళ్లకూరు వారు హాలులోని ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ సభా వేదిక ఎక్కారు.

రామచంద్రా రెడ్డి గారు వేదిక మీదకు చేరే సరికే శ్రీయుతులు బెజవాడ గోపాలరెడ్డి, ఆర్థిక విద్యుత్ శాఖా మాత్యులు కొణిజేటి రోశయ్య, ప్రధాని కుమారుడు పి.వి. రాజేశ్వర రావు, మాగుంట సుబ్బరామిరెడ్డి, విడివడని కవి జంట మల్లెమాల - ఉండేల, శాసనసభ్యులు జె.కె. రెడ్డి, డాక్టర్ బి. సుందర రామిరెడ్డి, రావిపాటి మహానంద వగైరాలంతా బారులు తీర్చబడిన కుర్చీల మీద ఆశీనులై వుండినారు. ఆహ్వాన పత్రికలోని మంత్రులు కోనేటి రంగారావు, పసల పెంచలయ్య, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన రెడ్డి గారలు రాలేదు.



విదేశంలో వుండే జనార్దన రెడ్డి పేరును ఎట్లా చేర్చారో మరి!

అభిమానులందరూ వచ్చి పెళ్లకూరు పట్ల తమ ప్రేమాభిమానాలను క్రుమ్మరించి పోవచ్చని ఆహ్వాన సంఘ కార్యదర్శి కొండా బలరామిరెడ్డి

కొరవ 10 పేజీలో



భూదేవి అంత వేదిక అంటూరే ఇటువంటిదే గదా! పెళ్లకూరు రామచంద్రా రెడ్డి 71 వ జన్మ దినోత్సవ సభలో వెంకటేశ్వర కస్తూరి బా కళా క్షేత్రం వేదిక మీద ఆశీనులైన పెద్దలు, వేదిక మీద చిన్న తిప్ప ప్రమాణంలో వున్న పూలమాలలు చూడండి!

## పినాకినీ తీరం

### "శతమానంభవతి"

శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మద్రాసు అపోలో డాక్టర్ గిరినాథ్ వద్ద నూరేళ్ల వరకు జీవిత పొడగింపు పట్టా పత్రం పొందినప్పుడు, ఇంత కాలం తర్వాత మనం "శతమానం భవతి" అని ఆకాంక్షించడం హేళనగా వుండదూ? అది చేత, మనది మాట. దేనికి విలువ ఎక్కువ? అయినా మన ధర్మం మనం నిర్వర్తించాలి గదా! అందువల్లనే అన్నిటా చిన్న వాణ్ణి కాబట్టి, ఆశీర్వదించడానికి అర్హత లేదు కాబట్టి, పైగా నేను ఏ స్వామినో, మఠాధిపతినో కాదు కాబట్టి 71 వ జన్మదినోత్సవ సందర్భంలో పెళ్లకూరుకు శుభాకాంక్ష లందజేస్తున్నాను. సభలకు, వివిధ కార్యక్రమాలకు ఆఖరుకు వివాహాది కార్యాలకు నా హాజరు - వేదిక. అక్షింతల ఆశీర్వాదం- అన్నిటికీ పత్రికలోని వ్రాతకే పరిమితం కాబట్టి, తద్వారానే పెళ్లకూరుకూ శుభాభినందనలు తెలియజేసుకుంటున్నాను.

ఒడిదుడుకులు, సమతలాలు, గుంట మిట్టలు, వెలుగు చీకట్లు, విషాద వియోగాలు, ఆశానిరాశలు, పదవీ యోగాలు, అజ్ఞాత వాసాల జీవిత బాటన ఏకాకిగా 70 ఏండ్ల పాటు బహుదూరపు బాటసారిగా ప్రయాణించిన పెళ్ళకూరు జన్మదినోత్సవం జరుపుకోవడం సముచితమే. ఆయన మూడు సార్లు శాసనసభ్యులైనారు, మంత్రిత్వ హోదా గలిగిన కోస్తా ప్రణాళిక అభివృద్ధి మండలి ఛైర్మన్ అయ్యారు. అప్పుడు ఏ సందర్భంలో కూడా ఆయనకు నెల్లూరులో భారీ ఎత్తున సన్మానం జరగడం కనలేదు. ఆదే విధంగా ఎన్నో జన్మదినాలొచ్చాయి; కాని ఒక్కసారి పెద్దఎత్తున వుత్సవం జరిగినట్లు వినలేదు. పెళ్ళకూరు వున్నాడు; సన్మానాలు జరిపించిన పెద్దలూ వున్నారు; ఆయనెత్తు గుట్టపడేటట్లు పూల మాలలు, శాలువలు, నూత్న వస్త్రాలు బంగారు దండలు, వెండి పళ్ళాలతో తమ అభిమానాన్ని ప్రదర్శించుకున్న ముఖ్యులూ వున్నారు; ఆయన మీద ప్రశంసల వర్షం కురిపించిన నాయకులూ వున్నారు. ఆయన పాత వాడే; వీరందరూ పాతవారే, అయినప్పుడు ఎవ్వరికీ, ఆఖరుకు మేధావి అయిన మేగొరె కు కూడా, అటువంటి ఆలోచన ఎందుకు రాలేదు? ఇంత కాలం ఈ చిన్న మనిషి ఇంత మంది కండ్లకు కనిపించ లేదు; ఇప్పుడున్నట్లుండి ఆయన విరాట్రూపుడైనాడేమో, చిన్న - పెద్దలందరికీ కనిపించాడను కోవాలి!

దేనికైనా సమయం రావాలంటారు; సందర్భం వుండాలంటారు. పెళ్లకూరుకు సంబంధించి ఆ సమయ సందర్భాలు ఈ 70-71 వయస్సు సంధి కాలంలో వచ్చాయను కోవాలి.

కొరవ 11 పేజీలో




## శుభాకాంక్షలు

మాకు అత్యంత ప్రీతిపాత్రుడు, పల్లిపాడు సర్పంచ్‌గా అందరి మన్ననలు పొందిన

### నెల్లూరు రవీంద్ర రెడ్డిగారు

రాష్ట్ర డైనేజీ బోర్డు సభ్యునిగా నియమింప బడిన శుభ సందర్భంలో మా హృదయ పూర్వక శుభాకాంక్షలు

| | | |
|---|---|---|
| నెల్లూరు శ్రీనివాసులు రెడ్డి<br>తెలుగుగంగ - నెల్లూరు | పల్లంరెడ్డి రామచంద్రా రెడ్డి<br>నిడుమునిలి | గువ్వల సుధాకర్‌రెడ్డి<br>హోటల్ స్వాగత్ |
| ఒంగోలు సుబ్రహ్మణ్యం<br>స్టేట్ బ్యాంకు - నెల్లూరు | ఎస్. దయాకర్ రెడ్డి<br>అడ్వొకేటు - నెల్లూరు | దువ్వూరు విజయ మోహన్ రెడ్డి<br>అశ్వనిబార్ - నెల్లూరు |
| కంచి సుబ్రహ్మణ్యం నాయుడు<br>కాంట్రాక్టర్ - నెల్లూరు | ఎమ్. వి. సుబ్బారెడ్డి<br>నేతాజీ పైలెట్ స్కూల్ | నెల్లూరు హనుమారెడ్డి<br>మారుతి రైస్ మిల్ |

## జిల్లావార్తలు

# నీళ్ళివ్వకుండానే శిస్తెందుకు కట్టాలి?

కోవూరు చెరువు నుండి గత కొన్నేళ్లుగా సాగునీరు సరఫరా చేయకపోయినా భూమి శిస్తుతో పాటు నీటి తీరువా చెల్లించమని అధికారులు ఇచ్చిన నోటీసులు చూసి రైతులు విస్తుపోతున్నారు. ఏళ్ల తరబడి చెరువు నుండి నీరు విడుదల చేయక పోవడంవల్ల కరెంటు మోటార్ల ఆధారంగా చేసుకొని వ్యవసాయం చేసుకొంటున్నారు. నీటి తీరువా శిస్తు వసూళ్ల విషయమై ఫిబ్రవరి 25 తేదీ అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి ప్రకటన చేస్తూ 5 నెలలుగా నీరు ఇవ్వని రైతుల నుండి నీటి తీరువా వసూలు చేయమని చెప్పారట. కాబట్టి నీటి తీరువా వసూళ్లు ఆపి భూమి సెస్సులు మాత్రమే కట్టించు కోమంటున్నారు కోవూరు రైతు సంఘంవారు.

### బుచ్చి ప్రజలకు ఎస్.టి.డి. సౌకర్యం

బుచ్చిరెడ్డి పాళెం ప్రజలు చాలా కాలంగా కావాలంటున్న ఎస్.టి.డి. ఫోన్ సౌకర్యం 8 తేదీ నుండి టెలికమ్యూనికేషన్ అధికారులు కల్పించారు. ఎస్.టి.డి. ఫోన్ సౌకర్యానికి రంగం ఎన్నడో సిద్ధమైనా మాజీ కేంద్రమంత్రి రంగయ్య నాయుడ్ని తీసుకొచ్చి ప్రారంభింప చేయాలని ఎమ్మెల్యే విష్ణువర్ధన రెడ్డికి కోరికగా వుండేది. ఆయనకు కేంద్రంలో శాఖ మారడంతో అది నెరవేరకపోవడంతో అధికారులు సందడి చప్పుడి లేకుండా కార్యక్రమం జరిపించారు.

### దగదర్తిలో పైర్లు ఎండి పోతున్నాయి

దగదర్తి మండలంలోని పలు గ్రామాల్లోని మెట్టపైర్లు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. కనిగిరి రిజర్వాయరు నుండి సకాలంలో నీటిని విడుదల చేయకపోవడం వల్ల ఈ దుస్థితి దాపురించిందట. దుండిగం, తురిమెర్ల, యలమంచిపాడు, చెన్నూరు, కట్టుబడి పాళెం గ్రామాల్లోని పైర్లకు కేవలం ఒకతడి నీరు వదిలితే చాలట. అల్లూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు నీరు అందడంలేదని అధికారులు రెండు రోజుల్లో తగిన చర్య తీసుకోకపోతే ధర్నా చేస్తామని ఎమ్మెల్యే విష్ణువర్ధన రెడ్డి నీటి పారుదల శాఖాధికారులను హెచ్చరించాడు.



### దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టరుగా నెల్లూరీయుడు

హైదరాబాదు దూరదర్శన్ కేంద్రంలో అసిస్టెంటు డైరెక్టరుగా వుంటూండిన శ్రీ టి.వి. రాఘవాచారి ఎం.ఏ. గారు డిప్యూటీ డైరెక్టరుగా ప్రమోషన్ పొందారు. ఆయన బహుభాషా వేత్త; కంచి కామకోటి పీఠాధిపతి నుండి "బహుభాషా సంపన్న" అనే బిరుద పురస్కారాన్ని పొందిన ప్రతిభాశాలి. దక్షిణ భారతదేశంలోని దేవాలయాలను గూర్చి తెలుగు, తమిళ, ఇంగ్లీషు భాషలలో గ్రంథ రచన చేశారు. ఇంకా అనేక పుస్తకాలు వ్రాశారు. ప్రసార శాఖలో వున్నతమైన ఐ.బి.ఎస్. పట్టాను పొందారు. శ్రీ రాఘవాచారి బుచ్చిరెడ్డి పాళెం వాసి. పైకి వస్తున్న శ్రీ ఆవారికి మా అభినందనలు.

# వెంకటగిరి స్మగ్లర్లు నెల్లూరులో దొరికారు

వెంకటగిరి అడవుల నుండి అక్రమంగా సరికి లారీల్లో తరలిస్తున్న ఎర్రచందనాన్ని అటవీశాఖ వారు వెంటబడి జీపుల్లో తరుముకొని ఎట్టకేలకు నెల్లూరు వేదాయపాళెం వద్ద పట్టుకొన్నట్లు తెలిసింది. దీని విలువ 15 లక్షల వరకు వుంటుందని అంచనా. ఫిబ్రవరి 19 తేదీ అర్ధరాత్రి నుంచి అటవీశాఖ బృందం స్మగ్లర్లను తరిమి 20 తేదీ వేకువజాము ప్రాంతంలో చేజిక్కించుకున్నారు. సినిమాల్లో వలె అధికారులు చేజింగ్స్ చేసి పట్టుకొన్నా స్మగ్లింగ్‌లో స్థానిక నాయకుల ప్రమేయం వుండడం వల్ల అరెస్ట్, గిరస్టులు జరగనట్లు తెలుస్తుంది.

### గణిత బ్రహ్మకు సత్కారం

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల కావలి జన విజ్ఞాన వేదిక – మానవ కంప్యూటర్, గణిత బ్రహ్మ డాక్టర్ ఎస్. సంజీవరాయ శర్మను ఘనంగా సత్కరించారు. సత్కారానికి ముందు మూడు గంటలకు పైగా ఆహూతులైన ప్రేక్షకులు అడిగిన గణిత శాస్త్ర చిక్కుముడులను లాఘవంగా విప్పి చెప్పి వారినే ముప్పు తిప్పలు పెట్టారు. 82 సంవత్సరాల ఈ మేధావికి ఎన్ని బిరుదులిచ్చినా సత్కారాలు చేసినా చాలవని కార్యక్రమానికి సంధాన కర్తగా వ్యవహరించిన హైస్కూల్ ఉపాధ్యాయుడు జి. మధుసూధన్ రావు కొనియాడారు. సభకు విచ్చేసిన పలువురు ప్రేక్షకులు సైతం శర్మను సన్మానించి ఆయన పట్ల గౌరవాన్ని చూపారు.

### నిత్య పరిశోధకుడు డాక్టర్ జె.వి. సుబ్బరాయుడు

నాలుగు దశాబ్దాలుగా కావలి జవహర్ భారతి కళాశాలలో తెలుగు శాఖాధిపతిగా పనిచేస్తూ నిత్య పరిశోధకుడుగా పేరు గాంచిన డాక్టర్ జె.వి. సుబ్బరాయుడు పదవీ విరమణ చేయబోతున్న తరుణాన కాలేజి విద్యార్థులు ఫిబ్రవరి 28 తేది ఘనంగా సన్మానించారు. సన్మానం జరిగిన తీరు ఆయనపై విద్యార్థులకున్న అభిమానానికి అద్దం పట్టింది. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కళాశాల రెక్టార్ శ్రీ డి. రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఒక అనుబంధ కళాశాలలోని ఉపాధ్యాయుని పర్యవేక్షణలో ఐదుగురు విద్యార్థులు పి.హెచ్.డి. పట్టాలు

– కారవ 7 పేజీలో

ఫోన్: 23538

NCS కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

రోహిణి నగర్, ముత్తుకూరు రోడ్డు నెల్లూరు – 524 003

EAMCET–93 షార్ట్‌టర్మ్ కోచింగ్

ఇంజనీరింగ్ మరియు మెడికల్ ప్రవేశ పరీక్షలకు 15.4.93 నుండి క్లాసులు ప్రారంభం

* ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు
* అనుభవజ్ఞులు మరియు ప్రతిభావంతులైన అధ్యాపకులచే తరగతులు నిర్వహించబడును
* బాల బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి గలదు
డేస్కాలర్లకు ప్రవేశము గలదు

24 3 93 నుండి అడ్మిషన్లు ప్రారంభం

పూర్తి వివరాలకు NCS ఆఫీసు నందు సంప్రదించండి
కె. యస్. రావు
కరెస్పాండెంట్

# మీరిచ్చే చిన్న చిన్న విరాళాలు అనేక జీవితాలకు ఆధారాలు

ముఖ్యమంత్రి సహాయనిధికి యిచ్చే విరాళాలపై ఆదాయపు పన్ను రాయితీ కలదు




మీ అమూల్యమైన విరాళాలు
ఒక నిండు ప్రాణాన్ని కాపాడటానికి,
ఒక నీడని కల్పించటానికి ఒక కుటుంబాన్ని
ఆదుకోవటానికి ఉపయోగపడతాయి.





ముఖ్యమంత్రి సహాయనిధికి పంపే విరాళాలకు 80 సెక్షన్ (G)(2)(V) క్రింద ఆదాయపు పన్ను మినహాయింపు సౌకర్యం కలదు.

విరాళాన్ని పంపడం ఎలా?

మీ విరాళాలను ముఖ్యమంత్రి సహాయనిధి పేర క్రాస్ చేసిన డి.డి/మనియార్డర్ రూపంలో దిగువ చిరునామాకు పంపండి.
కార్యదర్శి, రెవిన్యూ శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సెక్రెటరియేట్ బిల్డింగ్స్
హైదరాబాదు - 500 022.

**1.4.90** నుండి నిధులతో నేటివరకు వే.ము ఆదుకున్న వ్యక్తులు, కుటుంబాలు, సంస్థలు

| | | సంఖ్య | వెచ్చించిన మొత్తం (లక్షలలో) |
|---|---|---|---|
| 1. | వైద్య సహాయం | 400 | 54.75 |
| 2. | ఇళ్ల నిర్మాణం | 4110 | |
| 3. | తుఫాను షెల్టర్ల నిర్మాణం | 8 | 289.85 |
| 4. | మతకలహాలలోను, అగ్నిప్రమాదాలలోను, రోడ్డు ప్రమాదాలలోను, నష్టపోయిన వారికి సహాయం | 5626 | 96.05 |
| 5. | తుఫాను, భారీ వర్షాలలో మృతి చెందిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా | 1500 | 263.45 |
| 6. | సంక్షేమ సంఘాలు అందించిన సహాయం | 6 | 15.10 |
| | మొత్తం లబ్ధిదారులు మరియు అందించిన సహాయం మొత్తం | 11650 | 719.21 |

ఆంధ్రప్రజలు దాతృత్వానికి, విశాల హృదయానికి ప్రతీక వహిస్తారు. ప్రకృతి సృష్టించే తుఫానుల్లో వరదల్లో ఎందరో అభాగ్యజీవులు బాధలలో జీవిస్తున్నారు. వారిని ఆదుకొనే సత్సాంప్రదాయం మనందరిలో ఉంది. 1.4.90 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11650 మంది వ్యక్తులను, కుటుంబాలను, సంస్థలను ఆదుకున్నది; మరి కొంత మందిని, మరి కొన్ని కుటుంబాలని ఆదుకోవాలని ఉంది. "అభయహస్తం" అనే పేరుతో రూపొందించిన ప్రణాళిక అమలుకు తగిన మొత్తాలలో నిధులు అవసరం ఎంతైనా ఉంది. అందుకే ప్రజలకి, దాతృత్వ సంస్థలకి, పారిశ్రామిక వేత్తలకి, వ్యాపారస్తులకి, ప్రవాస భారతీయులకి, స్వచ్ఛంద సంస్థలకి, వాణిజ్య వ్యాపార సంస్థలకి, మరియు శ్రేయోభిలాషులందరికీ ముఖ్యమంత్రి సహాయనిధికి ధారాళంగా విరాళాలు ఇవ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను.

**కోట్ల విజయభాస్కర రెడ్డి**
ముఖ్యమంత్రి

## ముఖ్యమంత్రి సహాయ నిధికి మీ విరాళాలు అందించండి

CIPR RO 48 ADVT I/ APRG/93

**N**

Phone: 22052

# నారాయణ కోచింగ్ సెంటర్

హరనాథపురం - నెల్లూరు - **524 003.**

## 1993 - EAMCET 82 రోజుల
## షార్ట్ టర్మ్ కోచింగ్ ప్రారంభం

**1992 EAMCET** నకు మా కోచింగ్ సెంటర్ నందు శిక్షణ పొంది **800** మందికి పైగా విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ కాలేజిలలోను

**100** మందికి పైగా మెడికల్, వ్యవసాయ & వెటరినరి కాలేజీలందు చేరినారని తెలియజేయుటకు సంతసిస్తున్నాము.

| STATE 1st RANK | STATE 6th RANK |
|---|---|
|  |  |
| ఎస్. రామనాగసురేష్, 1992 ఎంసెట్ మార్కులు. లెక్కలు, ఫిజిక్స్ & కెమిస్ట్రీ, **46/50, 43/50, 50/50,** మొత్తం: **139/150** | డి. మధుబాబు, 1992 ఎంసెట్ మార్కులు లెక్కలు, ఫిజిక్స్ & కెమిస్ట్రీ **38/50, 43/50, 45/50** మొత్తం: 126/150 |

## 1993 EAMCET షార్ట్ టర్మ్ కోచింగ్ బ్యాచ్ ప్రారంభం - 16.4.1993

సీటు కావలసిన వారు రూ. **100/- M.O/D.D.** పంపి రిజర్వు చేసుకొనవచ్చును.

విద్యార్థినీ విద్యార్థులకు విడివిడిగా హాస్టల్ వసతి కలదు

హాస్టలు వసతి కావలసిన వారు రూ. **1000/- M.O./D.D.** పంపి రిజర్వ్ చేసుకోండి.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.